ఘనంగా లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

- కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ కార్యకర్తలు

మిడ్జిల్, ఫిబ్రవరి 3: మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సమీపంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాండు, ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్‌చేశారు. అనంతరం జడ్చర్లలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి మండలం నుంచి కార్యకర్తలు, తెలంగాణ వాదులు అధిక సంఖ్యలో వెళ్లి రక్తనిధిని ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు సుధాబాల్‌రెడ్డి, బాలు, జంగారెడ్డి, జైపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, బుచ్చయ్య, భద్రయ్య, శ్రీనివాసులు, ఆచారి, మల్లయ్య, గోపాల్, జగన్‌గౌడ్, రామకృష్ణ, విజయ్‌నాయక్ ఉన్నారు.

బాలానగర్ మండలంలో..

బాలానగర్, ఫిబ్రవరి 3: మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలకు పంచారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఆల

భూత్పూర్, ఫిబ్రవరి 3 : జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణగౌడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

214 మంది రక్తదానం

నవాబ్‌పేట, ఫిబ్రవరి 3 : మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో మాజీమంత్రి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం జడ్చర్లలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి వెళ్లిన నవాబ్‌పేట మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు 214 మంది రక్తదానం చేశారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ అనంతయ్య, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మయ్య, వైస్ ఎంపీపీ సంతోశ్‌రెడ్డి, ముడా డైరెక్టర్ చెన్నయ్య, రైతు బంధు మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు తాహెర్, మాజీ ఎంపీపీ శీనయ్య, సర్పంచులు గోపాల్‌గౌడ్, యాదయ్యయాదవ్, సత్యం, తరుణ్‌నాయక్, లక్ష్మారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే ఆల

రాజాపూర్‌లో..

రాజాపూర్, ఫిబ్రవరి 3: మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను శనివారం పార్టీ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్‌కట్ చేశారు. అనంతరం నాయకులు పూలమాలలు, శాలువాలతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు జడ్చర్లలో రక్తదాన శిబిరానికి వెళ్లారు. అలాగే యూత్‌వింగ్ అధ్యక్షుడు జడ్చర్ల సత్యేశ్వర అనాథ ఆశ్రమంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ సుశీల, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, యూత్‌వింగ్ అధ్యక్షుడు వెంకటేశ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింహులు, సత్యయ్య, రమేశ్‌నాయక్, ఆనంద్‌గౌడ్, యాదగిరి, అల్తాఫ్ పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో కేక్‌కట్ చేస్తున్నబీఆ ర్ఎస్‌నా యకులు

రాజాపూర్‌లో కేక్‌కట్ చేస్తున్న లక్ష్మారెడ్డి

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

మూసాపేట(అడ్డాకుల), ఫిబ్రవరి 3: గ్రామాభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో మంజుల కోరారు. అడ్డాకుల మండలం కందూరు గ్రామ ప్రత్యేకాధిరి ఎంపీడీవో మంజుల శనివారం గ్రామ పంచాయతీకి వెళ్లారు. దీంతో గ్రామస్తులు తోట శ్రీహరి, రాములు, బుచ్చన్నగౌడ్ ఎంపీడీవోను ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ పరిస్థితిపై ఆరా తీశారు.

సమస్యల పరిష్కారానికి కృషి

దేవరకద్ర, ఫిబ్రవరి 3: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తాసీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. సర్పంచుల పదవీకాలం పూర్తికావడంతో శనివారం మండలంలోని చిన్నరాజమూర్, కోయిల్‌సాగర్, బస్వాపూర్ గ్రామాల ప్రత్యేకాధికారిగా తాసీల్దార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భరత్, గోపాల్,ప్రేమ్ కుమార్ ఉన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

భూత్పూర్, ఫిబ్రవరి 3: స్థానిక జెడ్పీహెచ్ఎస్‌కు విద్యార్థులు కల్పన, రవితేజ రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల పీడీ సూర్యప్రకాశ్ తెలిపారు. శనివారం పోటీలకు బయలుదేరుతున్న వీరిని జీహెచ్ఎం ఆనందమ్మ అభినందించారు. రాష్ట్ర స్థాయిలో రాణించి, జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

12 వరకు జాతీయ సైన్స్ దినోత్సవాలు

పాలమూరు, ఫిబ్రవరి 3 : ఈనెల 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర శాస్త్ర, సాంకేతిక మండలి టీఎస్ కాస్ట్ పర్యావరణ పరిరక్షణ, శిక్షణ, పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాటలు, పద్యాలు, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ ఈనెల 12 వరకు పూర్తి చేయాలని, పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి 28న రవీంద్రభారతిలో నిర్వహించే సైన్స్ దినోత్సవంలో బహుమతులుఅ ందజేస్తారనితెలి పారు.

బహిరంగ ప్రకటన
తేది: 03.02.2024
సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా డి. శంకర్, తండ్రి. సత్యానాయక్, నివాసం: పూజారి తాండా, చిన్న దర్పల్లి గ్రామం, హన్వాడ మండలం, మహబూబ్‌నగర్ జిల్లా మరియు ఆయన తన ఆస్తి అనగా మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, పాలకొండ వద్ద గల సర్వే నం. 38లో 400.00 చ.గజాల విస్తీర్ణం, ప్లాట్ నం. 3కి సంబంధించిన అతని ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం. 1728/1986 ను తన స్వంత మోటార్ సైకిల్‌పై మహబూబ్‌నగర్ నుండి జడ్చర్లకు ప్రయాణిస్తుండగా పోగొట్టుకున్నారు. సదరు సేల్‌డీడ్ ఎవరైనా వ్యక్తి స్వాధీనతలో ఉన్నట్లు కనుగొనబడినట్లయితే లేదా ఏవేని అభ్యంతరాలు, హక్కులు లేదా క్లెయిమ్‌లు కలిగి ఉంటే, వారు (7) రోజులలోగ దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. ఏవిధమైన అటువంటి క్లెయిమ్‌లు అందనట్లయితే, సదరు ఆస్తిపై ఏవిధమైన అభ్యంతరాలు, హక్కులు లేదా క్లెయిమ్‌లు లేవని మరియు సదరు డీడ్ వాస్తవంగా పోయిందని భావిస్తూ వారి నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తికి బ్యాంక్ లోన్ ప్రాసెస్ చేస్తుంది మరియు తరువాత ఏ విధమైన తదుపరి క్లెయిమ్‌లు/హక్కులు అనుమతించబడవు.
రాజమూరి వెంకట రామారెడ్డి, అడ్వకేట్
ఇం.నం. 7-4-14 & 7-4-14/A, గెలాక్సీ హైస్కూల్ ఎదుటి లేన్, వెంకటేశ్వరా కాలనీ, మహబూబ్‌నగర్, సెల్ నం. 9963887711

నూతన ఎస్సైకి సన్మానం

ధన్వాడ, ఫిబ్రవరి 3: ధన్వాడ పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సై రమేశ్‌ను శనివారం బీఆర్ఎస్ మండల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎస్సై రమేశ్ మట్లాడుతూ పార్టీలకతీతంగా గ్రామల్లో శాంతిభద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, గౌనిశ్రీనివాసులు, భగవంత్‌రెడ్డి, శాంతకుమార్, సురేందర్ రెడ్డి, రాంరెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ పరివర్తన నైపుణ్యాలు నేర్చుకోవాలి

పాలమూరు, ఫిబ్రవరి 3: నేటి విద్యార్థులకు డిజిటల్ పరివర్తన నైపుణ్యాలు ఎంతో అవసరమని జిల్లాకేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయ్ కుమార్ అన్నారు. శనివారం టీఎస్‌కేసీ, టాస్క్ హెచ్‌సీసీబీ ఆధ్వర్యంలో విద్యార్థులకు డిజిటల్ నైపుణ్యాలను ఉపయోగించి భవిష్యత్ శ్రామిక శక్తిని బలోపేతం చేయడం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ అక్షరాస్యత, డిజిటల్ పరివర్తన సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి నైపుణ్యాలు ప్రతి విద్యార్థి నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకురాలు పుష్పలత, టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ కాళమ్మ, మెంటర్ స్వరూప, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు లేకుండా పర్యవేక్షణ ఉండాలి

- వీసీలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 3: సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామ పంచాయతీల కు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని రాష్ట్ర పం చాయతీరాజ్, గ్రామీణఅభివృద్ధి శాఖ మంత్రి అనసూయ(సీతక్క) అన్నారు. శనివారం హైదరాబా ద్ నుంచి పీఆర్ కమిషనర్ హనుమంతరావుతో పాటు ఆమె వీసీ ద్వారా కలెక్టర్ జి.రవినాయక్‌తో మాట్లాడా రు. ప్రజలకు ప్రభుత్వం నుంచి అందుతున్న ప్రతి సంక్షేమ పథకంపై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పారిశుధ్యంతోపాటు ప్రతి ఇంటికి తాగునీరు అందుతుందా ? లేదా అనే విషయాలను పరిగణలో కి తీసుకుని సమీక్షించుకోవాలన్నారు. రాను న్న రెండు, మూడు నెలలు గ్రామ పంచాయతీలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, సమస్యలు వెంటనే పరిష్కరించాలని సూచించా రు. అనంతరం కలెక్టర్ జి.రవినాయక్ మాట్లాడుతూ జిల్లాలోని 441 గ్రామ పంచాయతీల కు ప్రత్యేక అధికారులను నియమించామని, అన్ని రకాల సమస్యలపై దృష్టి సారించి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో అదన పు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జెడ్పీ సీఈవో జ్యోతి, డీపీవో వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటరమణ, డీఆర్‌డీవో యాదయ్య, పీఆర్‌ఈఈ నరేందర్, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు, పీఆర్ అధికారులు ఉన్నారు.

వీసీకి హాజరైన కలెక్టర్ జి.రవినాయక్

అధికారులు రిపోర్టు చేయాలి

గ్రామ పంచాయతీలకు కేటాయించిన ప్రత్యేకాధికారులు వెంటనే రిపోర్టు చేసి సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ రవినాయక్ సూచించారు. శనివారం కలెక్టరేట్ నుంచి వీసీ ద్వారా మండల అధికారులతో మాట్లాడారు. కార్యదర్శులు గ్రామాల్లోనే ఉండాలని, సమస్యలు లేకుండా చూసుకోవాలని చెప్పారు. ఈనెల 7 నుంచి 15వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, జిల్లా పీఆర్ అధికారి వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో జ్యోతి, మిషన్ భగీరథ ఎస్ఈ వెంకటరమణ, తదితరులు ఉన్నారు.

పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

నారాయణపేట, ఫిబ్రవరి 3 : జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకుంటున్న పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో వైద్య, ఆరోగ్య, విద్యాశాఖ అధికారులతో సమావేశమయ్యారు. డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి, డీఐవో డాక్టర్ శైలజ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,62,976 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసేలా చర్యలు చేపట్టామన్నారు. మార్చి 3న పల్స్ పోలియో కార్యక్రమం ఉంటుందని, ఆరోజు మిగిలిన చిన్నారులకు 4, 5 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో డీఈవో అబ్దుల్ ఘని, టీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ డీసీవో దేవసేన, జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్, ఎంపీహెచ్‌ఈవో గోవిందరాజు, బిక్షపతి తదితరులు ఉన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 3: చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎస్పీ హర్షవర్ధన్ అన్నారు. శ్రీచైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం జిల్లా స్టేడియం మైదానంలో వివిధ అంశాల్లో క్రీడాపోటీలు నిర్వహించారు. ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. డీఈఓ రవీందర్ మాట్లాడుతూ క్రీడల్లో విద్యార్థులు రాణించాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో చైర్మన్ శ్రీధర్, ఏజీఎం భాస్కర్‌రెడ్డి,ప్రిన్సిపాల్స్,డీన్ పాల్గొన్నారు.

విజేత జట్లతో ఎస్పీ హర్షవర్ధన్

కేసీఆర్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటాం

జడ్చర్ల, ఫిబ్రవరి 3: జడ్చర్ల మండలం దేవునిగుట్టతండా మాజీ సర్పంచ్ రాములునాయక్, మాజీ వార్డు సభ్యులను శనివారం తండావాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాములనాయక్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ హ యాంలో తండాలను గ్రామ పంచాయతీలుగా చేశారని, తమ తండాలను తామే పరిపాలించుకునేలా చేసిన కేసీఆర్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. తమకు సహకరించిన తం డావాసులకు రాములునాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

జడ్చర్ల : మాజీ సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

మరికల్‌లో..

మరికల్, ఫిబ్రవరి 3: జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ఖర్చుపై శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేకాధికారుల సమక్షంలో గ్రామసభలు నిర్వహించారు. చేపట్టబోయే పనులపై తీర్మానాలు చేశారు. అప్పంపల్లిలో ప్రత్యేక అధికారి శ్రీశైలం గ్రామసభ అనంతరం గ్రామంలో పర్యటించారు.

ఘనంగా గంధోత్సవం

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 3: జిల్లా కేంద్రంలోని షాషాబ్‌గుట్టలో గల హజ్రత్ సయ్యద్ మర్దాన్ అలీషా రహిమాతుఅల్లా అలైదర్గా ఉర్సు ఘనంగా ప్రారంభమైంది. శనివారం గంధోత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం మగ్‌రీబ్ నమాజ్ అనంతరం గంధోత్సవాన్ని షేక్ మొహియోద్దీన్ ఇంటి నుంచి వన్‌టౌన్, న్యూటౌన్ మీదుగా దర్గాకు తీసుకువెళ్లి చాదర్ సమర్పించారు. దర్గాలో పీఠాధిపతి సయ్యద్ అబ్దుల్ రజాక్‌షా ఖాద్రీ ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. ఈ ఉత్సవాలకు జిల్లాకేంద్రంతో పాటు హైదరాబాద్, నారాయణపేట, గద్వాల, షాద్‌నగర్, నాగర్‌కర్నూల్, జడ్చర్ల, అచ్చంపేట, ప్రాంతాల వారు వస్తారు.

అనుమానాస్పదస్థితిలో ఇద్దరి మృతి

నవాబ్‌పేట, ఫిబ్రవరి 3: మండలంలో వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి చెందారని హెడ్‌కానిస్టేబుల్ సురేశ్‌బాబు తెలిపారు. ఆయన కథనం మేరకు కూచూర్ గ్రామానికి చెందిన బీ. నారాయణ(65) రోజూ మదిరిగానే రెండ్రోజుల క్రితం మోతాదుకు మించి కల్లుతాగి ఇంట్లో నిద్రించి, అనుమానాస్పదంగా మృతి చెందాడు. మూడు రోజులకు కుటుంబ సభ్యులు మృతదేహాన్ని గుర్తించడంతో కుళ్లిపోయినట్లు తెలిపారు. విషయం తెలియడంతో మహబూబ్‌నగర్‌రూరల్ సీఐ గాంధీనాయక్ శనివారం కూచూర్‌లోని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అలాగే తంగెళ్లపల్లి కి చెందిన బాలమ్మ(32)భర్తతో విడిపోయి ఒంటరిగా ఉంటోంది. రోజూ మాదిరిగానే కల్లు బాగా తాగి, నిద్రలోనే మృతి చెందింది. ఈ ఘటనలపై కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

బహిరంగ ప్రకటన తేది: 03-02-2024
ఇందుమూలముగా సమస్త ప్రజలకు నా క్షయింటు శ్రీమతి బిందుకూరు ప్రత్యూష భర్త జి. పవన్‌కుమార్, నివాసము ఇంటి నెం. 20-97/ఎ, శంషాబాద్ గ్రామము మరియు మండలము, రంగారెడ్డి జిల్లా గారి తరపున జారీ చేయు బహిరంగ ప్రకటన యేమనగా మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలము మరియు గ్రామ శివారులోని సర్వే నెం. 286 యందు ప్లాటు నెం.30, విస్తీర్ణము 200 చదరపు గజముల ప్లాటును ప్లాటు యజమానులు అయిన (1) శ్రీ కిష్టారం శ్రీనివాస్ రెడ్డి తండ్రి కె. రాంరెడ్డి మరియు (2) శ్రీమతి కిష్టారం వెంకటేశ్వరమ్మ భర్త కె. శ్రీనివాస్ రెడ్డి, ఇరువురి నివాసము ఉదందాపూర్ గ్రామము, జడ్చర్ల మండలము, మహబూబ్‌నగర్ జిల్లా గార్ల దగ్గర నా క్షయింటు కొనుటకు నిర్ణయించుకొని యజమానికి బయానా చెల్లించి ప్లాటు విక్రయ అగ్రిమెంటు పొంది యుండిరి. కావున పై కనబరచిన ప్లాటు విషయములో ఎవరికైనను ఎటువంటి అధికారములు, హక్కులు, ఆక్షేపణలు ఉన్న యెడల వారికి సంబంధించిన పత్రాలతో యుక్తముగా ఈ ప్రకటన వెలుబడిన నాటి నుండి (6) రోజులలోపు తమ ఆక్షేపణలను క్రింద కనబరచిన చిరునామాకు తెలియజేయవలెను. నిర్ణయించిన కాలవ్యవధి తర్వాత వచ్చే ఆక్షేపణలను పరిగణనలోనికి తీసుకొనబడవు. అందుకు వారే బాధ్యత వహించవలసి యుండును. ఆక్షేపణలు కాలవ్యవధిలో రాని యెడల ఇట్టి ప్లాటుపై ఎటువంటి ఆక్షేపణలు లేనట్లుగా భావించి కాలవ్యవధి అయిన వెంటనే నా క్షయింటు పై చూయించిన ప్లాటును తన పేర రిజిష్ట్రేషన్ చేసుకొనగలడు.
ప్లాటుకు హద్దులు: **తూర్పు:** 20 ఫీట్ల వెడల్పు రోడ్డు. **పడమర:** ప్లాటు నెం.16, **ఉత్తరం:** ఇతరుల భూమి, **దక్షిణము :** ప్లాటు నెం. 29
GOPAL JHAWAR, Advocate, # 30-141, Venkateshwara Colony, Jadcherla Mahabubnagar Dist. Cell : 9291211196

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
ఉద్యోగ ప్రకటన
★ ఫ్యాక్టరీల చట్టం ప్రకారం అర్హులైనవారు అభ్యర్థుల నుండి హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్ జడ్చర్ల యూనిట్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పనిచేయడానికి కనీసం 3 సంవత్సరాల అనుభవం ఉండి MBA (HR) / MHRM అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. దయచేసి ఆసక్తి ఉన్నవారు సి.వి.లను jdl. recruitment@heterodrugs.com కు పంపండి.
NT-MBNR
WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319429-All
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified 4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794

జేపీఎస్‌లు అంకిత భావంతో పనిచేయాలి

- అదనపు కలెక్టర్ దేవేంద్రప్రతాప్

నవాబ్‌పేట, ఫిబ్రవరి 3: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అంకిత భావంతో పని చేయాలని అదనపు కలెక్టర్ దేవేంద్రప్రతాప్ అన్నారు. మండలంలోని కొత్తపల్లి, కొత్తపల్లితండా గ్రామ పంచాయతీలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను, శ్మశాన వాటిక, డంపింగ్ యార్డు, సెగ్రిగేషన్ షెడ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రెండు గ్రామ పంచాయతీల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరీ కాలం ముగిసినందును వారి సర్వీసును క్రమబద్ధీకరించేందుకు వారి పనితీరును పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అంకితభావంతో పనిచేసి, ఇచ్చిన టాస్క్ పూర్తి చేసిన వారినే రెగ్యులరైజ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ యాదయ్య, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో భద్రునాయక్, పంచాయతీల కార్యదర్శులు ఉన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

దేశ, విదేశ నాణేలను విద్యార్థులు పరిశీలించాలి

- డీఈవో రవీందర్

పాలమూరు, ఫిబ్రవరి 3 : విద్యార్థులు దేశ, విదేశ నాణేలను పరిశీలించాలని, తద్వారా చరిత్ర, సంస్కృతిని తెలుసుకోవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ అన్నారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ షాషాబ్‌గుట్ట పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పురాతన నాణాలు, సముద్రంలో దొరికే అనేకరకాల చిప్పలు, ముత్యాలు, కొరల్స్ కలిగిన మినీ మ్యూజియాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గతంలో వాడుకలో ఉన్న నయాపైస నుంచి నాణాలను సేకరించిన తీరును అభినందించారు. సముద్రపు చిప్పలు, ముత్యపు చిప్పలు, కొరల్స్, శంఖులు, రకరకాల స్టార్‌ఫిష్‌లు, సముద్రపు గవ్వల నుంచి అనేక విషయాలను నేర్చుకోవచ్చన్నారు. అనతంరం ఫోరం అధ్యక్షుడు జగపతిరావు మాట్లాడుతూ ఈ మినీ మ్యూజియం సందర్శన తర్వాత గతంలోని నాణాల పట్ల అవగాహన పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సేత్య, సీనియర్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్, సీనియర్ సిటిజన్ ఫోరం ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజసింహుడు, ప్రతినిధి అహ్మద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శిక్షల శాతం పెంచాలి

నారాయణపేట, ఫిబ్రవరి 3 : కోర్టులో చార్జీషీట్ వేసిన ప్రతి కంటెస్టెడ్ కేసులో శిక్షల శాతం పెంచేలా కోర్టు డ్యూటీ అధికారులు కృషి చేయాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో పోలీస్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులకు ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కేసును పకడ్బందీగా దర్యాప్తు చేయాలని, నేరాలకు పాల్పడితే శిక్ష పడుతుందనే భయాన్ని నేరస్తులకు కలిగించాలన్నారు. పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగేలా పని చేయాలన్నారు. కోర్టు డ్యూటీ అధికారులు బాగా పనిచేస్తే అవార్డులు, రివార్డులు వస్తాయని, లేకపోతే మెమోలు వస్తాయన్నారు. అనంతరం మాగనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫోక్సో కేసులో నిందితునికి 20ఏళ్ల కారాగార శిక్ష, రూ.15వేల జరిమానా విధించిన కేసుకు సంబంధించి, దర్యాప్తు చేసిన సీఐ రాంలాల్, ఎస్సై మల్లేశ్, ఇతర సిబ్బందిని అభినందించారు. ప్రశంసాపత్రం, క్యాష్ రివార్డు అందజేశారు. కార్యక్రమంలో పీపీ బాలప్ప, అదనపు పీపీ సురేశ్, డీఎస్పీలు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.